


# బన్నీ స్క్రిప్ట్ చరణ్ కాంపౌండ్ లో!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా త్రివిక్రమ్ ఓ సినిమాకు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తన సొంత నిర్మాణ సంస్థలో నిర్మించే దిశగా పావులు కదుపుతున్నట్లు తెరపైకి వచ్చింది. చరణ్ తో సినిమా తీయమని సలహా ఇచ్చింది కూడా తానేనని ప్రచారంలో ఉంది. పవన్ తో సినిమా తీయడం ఎలాగూ ఆలస్యమవుతుంది? అంతవరకూ గ్యాప్ ఎందుకు అన్న కోణంలో చరణ్ ని సెట్ చేస్తున్నట్లు వార్తలొచ్చాయి. నట్టి కుమార్ దీంతో గురూజీ ఓ కొత్త కథతోనే చరణ్ ని అప్రోచ్ అయినట్లు తెలిసింది. కానీ అసలు సంగతేంటి? అంటే ఇది కొత్త కథ కాదు బన్నీ కోసం రాసిన స్క్రిప్ట్ నే గురూజీ వినిపించాడు? అన్నది తాజా అప్ డేట్. మెగా కాంపౌండ్ వర్గాల నుంచి ఈ సంగతి లీకైంది. వాస్తవానికి గురూజీ బన్నీతోనే సినిమా పట్టాలెక్కించాలి. ఆ ప్రాజెక్ట్ అధికారికంగానూ ప్రకటించారు. కానీ మధ్యలోకి అనూహ్యంగా అట్లీ రావడంతో? బన్నీ గురూజీని హోల్డ్ లో పెట్టాడు. అట్లీ సినిమా అయిన తర్వాత మనం చేద్దామన్నాడు. దీంతో త్రివిక్రమ్ కూడా సైలెంట్ అయిపోయాడు. ఈ గ్యాప్ లో గురూజీ విక్టరీ వెంకటేష్ తో సినిమా చేస్తాడనే ప్రచారం సాగింది. ఇది పక్కనబెడితే? అట్లీతో సినిమా తీయాలంటే ఎలాగైనా రెండేళ్ల సమయం పడుతుందన్న విషయం తెలియడంతో? గురూజీ మనసు మారిందన్నది తాజా సమాచారం. బన్నీ కోసం వెయిట్ చేయడం దేనికి అదే కథని రామ్ చరణ్ తో చేస్తే సరిపోతుందనే ఆలోచనకి వచ్చినట్లు తెలిసింది. ఇదే స్టోరీని చరణ్ కి వినిపించినట్లు కాంపౌండ్ వర్గాల నుంచి లీకైంది. ఆర్సీ 17 చిత్రంతోనే దీన్ని కూడా మొదలు పెడదామని చరణ్ భరోసా ఇవ్వడంతోనే గురూజీ కూడా స్ట్రాంగ్ గా ముందుకెళ్లారని సన్నిహిత వర్గాల సమాచారం. ఇప్పటికే ఆ రెండు కుటుంబాల మధ్య చిన్న పాటి మనస్పర్ధలున్నాయి. బన్నీ మామ మీడియా ముఖంగానే పవన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే.‘ పుష్ప‘ రాజ్ పాత్ర విషయంలో తలెత్తిన వివాదం ఇది. అప్పటి నుంచి బన్నీ ఆ కుటుంబానికి దూరంగా ఉన్నట్లు ప్రచారంలో ఉండనే ఉంది.




# తెలుగమ్మాయికి అమెరికన్ మ్యూజిక్ అవార్డు!

నుదుటిన పెద్ద బొట్టు, భారతీయత ఉట్టిపడే ఆహార్యంతో పాటూ అమెరికన్ యాక్సెంట్ తో ర్యాప్ ప్రపంచంలో ఎంతో మంచి క్రేజ్ సంపాదించుకున్న రాజకుమారి అసలు పేరు శ్వేతా రావు ఎల్లాప్రగడ. ఆమె స్టేజ్ ఎక్కిందంటే అక్కడున్న ఆడియన్స్ మొత్తం ఉర్రూతలూగడం ఖాయం. ఓ వైపు ర్యాప్ తో పాటూ మరోవైపు హిప్ హాప్ తో అదరగొడుతూ షో ను రచ్చ చేస్తూ ఉంటుంది. తాజాగా అమెరికన్ మ్యూజిక్ అవార్డును గెలుచుకున్న రాజకుమారి భారతీయురాలే. అంతేకాదు తాను తెలుగమ్మాయి కూడా. రాజకుమారి అసలు పేరు శ్వేతా రావు. శ్వేత పుట్టకముందే తన పేరెంట్స్ అమెరికాలో సెటిలవడంతో తాను పుట్టి పెరగడం మొత్తం అక్కడే జరిగాయి. చదువు కూడా కాలిఫోర్నియాలోనే. అయితే అమెరికాలో ఉన్నప్పటికీ శ్వేతా ఫ్యామిలీ తెలుగు సంప్రదాయాన్ని వీడలేదు. ఐదేళ్ల వయసు నుంచే శాస్త్రీయ నృత్యంలో భాగంగా కూచిపూడి, భరతనాట్యం, కథక్ నేర్చుకుని దేశవిదేశాల్లో పెర్ఫార్మెన్సులు ఇచ్చింది. అమెరికాలోని హిప్ హాప్ గ్రూప్ ఫ్యూజీ చేసిన ది స్కోర్ ఆల్బమ్ చూసి ఇంట్రెస్ట్ తో తాను కూడా అది నేర్చుకుని 14 ఏళ్లకే హిప్ హాప్ డ్యాన్సర్ గా గుర్తింపు తెచ్చుకుంది. హిప్ హాప్ డ్యాన్సర్ గా కంటిన్యూ అవుతూనే ర్యాపర్ గా సాంగ్స్ రాసి పాడుతుంటే తన ఫ్రెండ్స్ విని ఎంజాయ్ చేస్తూ తనను ది ఇండియన్ ప్రిన్సెస్ అని పిలిచేవారట. దానికి తెలుగు అర్థం రాజకుమారి కాబట్టి, ర్యాపర్ గా మారాక తన పేరును కూడా రాజకుమారిగా మార్చుకుంది శ్వేతారావు. శ్వేతారావు పేరుతో సాంగ్స్ పాడితే ఆడియన్స్ కు ఇంట్రెస్ట్ ఉండదని, ర్యాపర్ రాజకుమారిగా పేరు మార్చుకుని, స్టేజ్ మీద పాట మధ్యలో అమ్మవారి స్టైల్ లో డ్యాన్స్ చేసి పేరుకు తగ్గ ర్యాపర్ గా గుర్తింపు తెచ్చుకుంది. ర్యాపర్ గా మారిన కొన్నాళ్లకే గ్రామీ అవార్డుకు నామినేట్ అవడంతో పాటూ బీఎమ్ఐ పాప్ అవార్డును కూడా అందుకుంది. ఎంటీవీ యూరోపియన్ మ్యూజిక్ అవార్డుకు మూడుసార్లు నామినేట్ అయిన రాజకుమారి గతేడాది ఆర్కేన్ లీగ్ ఆఫ్ లెజెండ్స్ సీజన్2 కోసం పాడిన రెనెగేడ్ సాంగ్ తో రీసెంట్ గా అమెరికన్ మ్యూజిక్ అవార్డును సొంతం చేసుకుంది. రాజకుమారి ఎంత అమెరికాలో పుట్టినప్పటికీ ఏటా హైదరాబాద్ వచ్చి కొన్నాళ్లపాటూ తన నాన్నమ్మ దగ్గర ఉండి వెళ్లేదట. అందుకే తన నాన్నమ్మ జ్ఞాపకార్థం పీస్ సాంగ్స్ చేసింది. చిన్నప్పట్నుంచి రాజకుమారికి రెహమాన్ సంగీతమన్నా, మాధురీ దీక్షిత్ నటనన్నా ఎంతో ఇష్టమట. రెహమాన్ సంగీతంలో దిల్ బేచారా సినిమాలో పాటతో ఆ కల నెరవేరడంతో పాటూ మాధురీతో మంచి బాండింగ్ కూడా ఏర్పడింది. 2017లో ముంబైకి చెందిన ర్యాపర్ డివైన్ తో కలిసి ఓ స్ట్రీట్ సాంగ్ తో ఇండియన మ్యూజిక్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన రాజకుమారి రేస్3, జీరో, జడ్జిమెంటల్ హై క్యా సినిమాలను వర్క్ చేసింది. తెలుగులో వెంకటేష్ అటెన్షన్ ఎవ్రీబడీతో పాటూ ఉమెన్స్ డే కోసం ఐయామ్ రెబల్ సాంగ్ కూడా చేసింది. అంతేకాదు, మ్యూజిక్ ఇండస్ట్రీలో వివక్షను ఎదుర్కొంటున్న సింగర్స్ కోసం గాడ్‌మదర్ రికార్డ్స్ పేరుతో ఓ లేబుల్ ను ఏర్పాటు చేసిన రాజకుమారి జవాన్, బేబీ జాన్ సినిమాలకు కూడా పాడింది. తన ప్రతీ షో నుంచి వచ్చిన ఆదాయంతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాజకుమారి, అందులో భాగంగానే బెంగుళూరు ఓ హాస్పిటల్ ను కట్టించడడంతో పాటూ హైదరాబాద్ లో దివ్యాంగ విద్యార్థుల కోసం ఓ ధ్యాన కేంద్రాన్ని ఏర్పాటు చేసింది.




# పవన్ రాకపోవడం నిధికి కలిసొస్తుందా! ‘



‘హరిహరవీరమల్లు‘ ప్రచారం పనులు మొదలైన సంగతి తెలిసిందే. జూన్ 12న పాన్ ఇండియాలో రిలీజ్ అవుతున్న నేపథ్యంలో ఉన్న సమయాన్ని టీమ్ అంతా ప్రచారానికే కేటాయిస్తుంది. అయితే ఈ ప్రచారం పనులన్నింటిలోనూ పవన్ పాల్గొనలేకపోతున్నారు. ఆయన బిజీ షెడ్యూల్ కారణంగా హాజరు కాలేక పోతున్నారు. ముంబైలో జరిగే ప్రెస్ మీట్తో పాటు మరో రెండు భారీ ఈవెంట్లకు మాత్రమే పీకే హాజరయ్యే అవకాశం ఉంది. అప్పటి వరకూ దర్శకు, నిర్మాత, హీరోయిన్, ఇతర నటీనటులతో ప్రచారం పనులు ముందుకు తీసుకె ళ్లాల్సిందే. దీనిలో భాగంగా హీరోయిన్ గా నటిస్తోన్న నిధి అగర్వాల్ మాత్రం ఎక్కడా మిస్ అవ్వడం లేదు. ప్రచారం పరంగా యూనిట్ కి అన్ని రకాలుగా మద్దతిస్తుంది. దర్శ, నిర్మాతల ఆదేశాల మేరకు నడుచు కుంటుంది. ఇది నిధి అగర్వాల్ కు వ్యక్తిగతంగానూ కలిసొస్తుంది. మీడియా సమావేశాల్లో ప్రధానంగా ఆమె హైలైట్ అవుతుంది. అదే పవన్ కళ్యాణ్ కూడా హాజరై ఉంటే నిధి ఫోకస్ అయ్యేది కాదు. కెమెరాలన్నీ పవన్ పై నే ఉంటాయి. స్పాట్ లో ఉన్నంత సేపు ఆయన మీదనే మీడియా ఫోకస్ ఉంటుంది. కానీ ఆయన లేకపోవడంతో ఆ ఫోకస్ అంతా నిధి అగర్వాల్ పై మళ్లిస్తున్నారు. ఈ క్రమంలో నిధి తనను తాను వ్యక్తిగతంగానూ ప్రమోట్ చేసుకుంది. అసలే అమ్మడికి సరైన పీఆర్ లేరు. అన్ని తానై పనిచేసుకోవాల్సి వస్తుంది. ఈ క్రమంలో అన్ని ఉన్నా? అవకాశాలు అందుకోలేకపోవడానికి కారణం సరైన పీఆర్ లేకపోవడం కూడా చెప్పాలి. సోషల్ మీడియలో కూడా రేర్ గానే యాక్టివ్ గా ఉంటుంది. కానీ ఇప్పుడు వీరమల్లు ప్రచారంలో భాగంగా నిధి అగర్వాల్ ఎక్కువగా హైలైట్ అవుతుంది. వృత్తి..వ్యక్తిగతంగా తన మార్క్ వేసే ప్రయత్నం చేస్తుంది.

# అన్నదమ్ములిద్దరు ఒకేసారి పాన్ ఇండియా!



టాలీవుడ్ బ్రదర్స్ విష్ణు-మనోజ్ గురించి పరిచయం అవసరం లేదు. కెరీర్ లో ఇద్దరు ఇంకా పీక్స్ కే చేర లేదు. సరైన సక్సస్ కోసం ఎదురు చూస్తున్నారు. విష్ణు హీరోగా కంటున్యూ అవుతుంటే? మనోజ్ మాత్రం కెరీర్ లో కొత్త టర్నింగ్ కూడా తీసుకున్నాడు. హీరో పాత్రలే కాకుండా మంచి పాత్రలొస్తే చేయాలని డిసైడ్ అయి ముందుకెళ్తున్నాడు. ఈ క్రమంలో ‘మిరాయ్‘ అనే పాన్ ఇండియా చిత్రంలో ప్రతి నాయకుడిగా పాత్ర పోషిస్తున్నాడు.ఇప్పటికే రిలీజ్ అయిన మనోజ్ గెటప్ సహా ఇతర ప్రచార చిత్రాలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. చూ స్తుంటే మనోజ్ విలన్ గా క్లిక్ అయ్యేలా ఉన్నాడు. హీరో కంటే విలనిజం అతడిలో బాగా పండేలా కనిపిస్తుంది. అతడి ఫిజిక్..వాయిస్ లో బేస్ లాంటి కొన్ని యూనిక్ క్వాలిటీలో మనోజ్ ను మంచి విలన్ ని చేసేలా ఉన్నాయి. ‘మిరాయ్‘ లో అతడి లుక్ చాలా ఇంప్రెసివ్ గా ఉంది. కొత్తగా ట్రై చేసిన లుక్ పై పాజిటివ్ సైన్ వడుతుంది. సినిమాపై పాన్ ఇండియాలో మంచి అంచనాలు ఏర్పడుతున్నాయి. ఇదే ఏడాది ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప ను ఎంత ప్రతిష్టాత్మకంగా భావించి చేసాడో చెప్పాల్సిన పనిలేదు. భారీ బడ్జెట్ తో నిర్మించిన చిత్రమిది. ఈసినిమాపై విష్ణు చాలా ఆశలు పెట్టుకున్నాడు. కొడితే కుంభ స్థలాన్నే కొట్టాలి అన్న కాన్సెప్ట్ తో బరిలోకి దిగుతున్నాడు. ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్ లాంటి టాప్ స్టార్లు కూడా సినిమాలో భాగమైన సంగతి తెలిసిందే. ఈ సినిమా కూడా ఇదే ఏడాది రిలీజ్ అవుతుంది. ఇలా ఒకే ఏడాది అన్నదమ్ములిద్దరు పాన్ ఇండియాలో పరిచయం కావడం విశేషం ఇదే తొలిసారి. ఇంత వరకూ ఇద్దరు కూడా పాన్ ఇండియా చిత్రాలు చేయ లేదు. దీంతో ఈ ఏడాది అన్నదమ్ములిద్దరికి కలిసొస్తుందని ఆశిద్దాం.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**